నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

గురువారం
9 జనవరి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# పందేనికి కోళ్ళు రెడీ..!!


సంక్రాంతి సంబరాలకు కోళ్లు రెఢీ అయ్యాయి. గ్రామీణులకు సంప్రదాయం.. పందెం రాయుళ్లకు ఉత్కంఠ భరిత జూదం... చూసేవాళ్లకు సరదాల సంబరమైన పందేనికి సంక్రాంతి కోళ్లను సిద్ధం చేస్తున్నారు. కోళ్లు కూడా కథను రంగంలో కాలు దువ్వేందుకు బలంగా తయారై సిద్ధంగా ఉన్నాయి. ఢీ అంటే ఢీ... 6 నుంచి 8 నిమిషాలపాటు బరిలో పోరు... తగ్గేదే లే. అంటూ ప్రత్యర్థిపై విరుచుకుపడే తీరు. పందెంకోళ్లలో కసి ఇలా ఉండాలి.. పట్టు అంటే ఏమిటి.. పందెంలో గెలిచి తీరాలి.. పోరాటంలో చావో రేవో తెలుసుకోవాలి అనే కసిని కోళ్లలో నేర్పుతారు... పోరు బరిలోకి దిగిన తరువాత చావో రేవో తేల్చుకునే పట్టుదలను పందెం కోళ్లలో నేర్పుతారు. ఇప్పటికే జాతి గల పందెం కోళ్ళు, పెద్ద ఎత్తున పందాలు కాసేందుకు యువత రంగంలోకి దిగారు. కోట్ల రూపాయల్లో పందేలు జరిగే అవకాశం ఉంది. సంక్రాంతి సంబరాలకు కోళ్లు రెఢీ అయ్యాయి. గ్రామీణులకు సంప్రదాయం.. పందెం రాయుళ్లకు ఉత్కంఠ భరిత జూదం... చూసేవాళ్లకు సరదాల సంబరమైన పందేనికి కోళ్లను ఎలా సిద్ధం చేస్తారనేదీ ఆసక్తికరం. 2నెలల వయసున్నప్పటి నుంచి ప్రత్యేక శిక్షణ మొదలుపెట్టి 16నెలల నుంచి 18 నెలలొచ్చాక పోటీకి దించుతారు.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- రెండు నెలల వయసు నుంచే ప్రత్యేక శిక్షణ
- ఢీ అంటే ఢీ.. పందేనికి కోళ్లు రెడీ
- కోళ్ల పందాలకు ఉమ్మడి జిల్లాలో జోరుగా పైరవీలు
- రహస్య స్థావరాల్లో ఏర్పాట్లు పూర్తి
- పోలీస్ బాస్‌ల ప్రసన్నం కోసం యత్నం
- రాజకీయ నేతలను రంగంలోకి దించేందుకు నిర్వాహకులు ప్రయత్నం
- 6 నుంచి 8 నిమిషాలపాటు బరిలో పోరు.
- తగ్గేదే లే.. అంటూ ప్రత్యర్థిపై విరుచుకుపడే తీరు

పందెం కోళ్లకు రెండు నెలల వయసులో నుండి బలమైన పోషక పదార్థాలు పెట్టి మేపుతారు. పాషాణంతో కూడిన కత్తులు కాళ్ళకు కట్టి పోరులో కోళ్లను వదిలితే కత్తి ఘాటు శరీరంపై తగిలినా ఆ కత్తి వంపు తిరగాలే తప్ప కోడి శరీరంలో దిగకూడదు అనే నేర్పుతో కోళ్ళ శరీరాన్ని బలిష్టంగా ఉండేలా పందె గాళ్లు తయారు చేస్తారు. ఇందుకు లక్షలాది రూపాయలు వెచ్చించి కోళ్లకు శిక్షణ ఇచ్చే వ్యక్తులను నియమిస్తారు. పందెపు కోళ్లకు ఇచ్చే ఆహారంలో చక్కటి మెనూ పాటిస్తారు. క్రమబద్ధమైన ఆహారం అందిస్తూ కోడిపుంజులకు క్రమశిక్షణ కూడా నేర్పిస్తారు. వాటికి పెట్టే ఆహారం కసిని పెంచేది లా ఉంటుంది. పందెంలో పోరాడేటప్పుడు మెడజూను విదిల్చిందంటే దాని తలైనా తెగిపోవాలి... శత్రు పుంజు మెడైనా తెగి నేల వాలాలి అదే పట్టుదలతో రెండు

మిగతా 3వ పేజీలో



# 14 వేల లీటర్ల బెల్లం వూట ధ్వంసం

- నాటు సారా తయారీకి అడ్డాగా గుండ్లపాడు
- ఎక్సైజ్ డిపార్ట్మెంట్ దాడులు ఫలించినా ఆగని తయారీ
- 65 లీటర్ల నాటుసారా ధ్వంసం

వెల్దుర్తి, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామం నందు బుధవారం నరసరావుపేట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది రాబడిన సమాచారం మేరకు దాడులు

మిగతా 3వ పేజీలో






## విశాఖలో ప్రధాని మోదీని కలిసిన సీఎం, డిప్యూటీ సీఎం


విశాఖపట్నంలో రోడ్ షోకి వెళ్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# ఏపీ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రద్దు..!

### ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం
### సెకండ్ ఇయర్ ఇంటర్ పరీక్షలు మాత్రమే నిర్వహణ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



ఏపీ ప్రభుత్వం ఇంటర్ పరీక్షల్లో సంస్కరణలు తెచ్చింది. ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రద్దు చేసింది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇకపై కేవలం సెకండియర్ పరీక్షలను మాత్రమే నిర్వహించనుంది. చాలా ఏళ్లుగా ఇంటర్ విద్యలో సంస్కరణలు జరగలేదని, జాతీయ కరికులం చట్టాన్ని అనుసరించి సంస్కరణలు చేపడుతున్నట్లు ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. సైన్స్, ఆర్ట్స్, భాషా సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తామన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. 2025-26 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎన్?సీఈఆర్?టీ పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టారని, నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీపరీక్షలకు సులభమవుతుందని అన్నారు. సంస్కరణల్లో భాగంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు తొలగిస్తున్నామని స్పష్టం చేశారు. ఆయా కళాశాలలు అంతర్గతంగా ప్రథమ సంవత్సర పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను మాత్రమే బోర్డు నిర్వహిస్తుందని తెలిపారు. ఈనెల 26లోగా సంస్కరణలపై సలహాలు, సూచనలు పంపాలని ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా కోరారు.

## మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి, ఎమ్మెల్యే నసీర్ ఎన్నికల ప్రచారం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నల్లచెరువు వాకింగ్ ట్రాక్‌లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ బుధవారం మార్నింగ్ వాక్‌లో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.

## ఆడదోమలను మగ దోమలతో చంపించేలా కొత్త ప్రయోగం..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఇళ్లు, పరిసరప్రాంతాల్లో నీరు నిల్వడం, పారిశుద్ధ్యం లోపించడం వంటి కారణాలతో దోమలు వృద్ధి చెంది పలు వ్యాధులు వ్యాప్తి చెందుతుంటాయి. కొన్నిసార్లు ఆ అనారోగ్యం ప్రాణాంతకంగా మారుతుంది. వ్యాధులు సోకడానికి ప్రధాన కారణమైన ఆడ దోమలకు చెక్ పెట్టేలా శాస్త్రవేత్తలు కొత్త ప్రయోగంతో ముందుకు వచ్చారు. ఉష్ణమండల ప్రాంతాల్లో దోమకాటు వల్ల విజృంభిస్తోన్న డెంగీ, మలేరియా వంటి వ్యాధుల కట్టడి కోసం ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు సరికొత్త ప్రయోగం చేశారు. మనుషులను కుట్టే ఆడ దోమలతో సంభోగం జరిపే మగ దోమల వీర్యాన్ని విషపూరితం చేయాలని యోచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పురుగు మందుల్లా ఇతర ప్రయోజనకర జాతులకు నష్టం జరగకుండానే దోమల బెడదను నివారించొచ్చని వారు వెల్లడించారు. దీనికి సంబంధించిన ఈగల్లో జరిపిన ప్రయోగంలో.. ఆడ ఈగల జీవితకాలం గణనీయంగా తగ్గిపోయినట్లు గుర్తించారు. అయితే దీనివల్ల మనుషులు, ఇతర జాతులకు ఎలాంటి హానిలేదని నిర్ధరించుకున్న తర్వాతే, ఆ ప్రయోగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా ముందుకు వెళ్తామని వెల్లడించారు.

## ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ళ లైమ్ సిటీ – ఇంట్రాక్ట్ క్లబ్ ఆఫ్ గీతిక సీబీఎస్ఈ స్కూల్ బ్రాహ్మణపల్లి ఆధ్వర్యంలో రోటరీ ఇంట్రాక్ట్ స్పోర్ట్స్ మీట్ జనవరి 7 8 తేదీల్లో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీ.డి.జి వడ్లమాని రాజ్యలక్ష్మి విచ్చేసి ఆటల పోటీలను ప్రారంభిచారు. తాళ్ళ రాజశేఖర్ రెడ్డి, విచ్చేసి విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అటల పోటీల్లో గెలిచిన విజేతలను రోటరీ అధ్యక్షులు గుండా అశోక్ బాబు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇంట్రాక్ట్ క్లబ్ చైర్మన్ వసుమర్తి రమేష్ బాబు నిర్వహించడం జరిగింది. రెండు రోజులు ఆటల్లో 15 స్కూల్స్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ అవార్డు చైర్మన్ డాక్టర్ పి విష్ణు బాబు, సెక్రెటరీ నీరుమళ్ళ రాజేష్ , జుజ్జూరి మురళి, డా "ఎస్ ముత్తా రెడ్డి, ఆత్మకూరు గురవయ్య, గర్రె సుబ్రహ్మణ్యం.కొత్త హనుమంతరావు, కొలిశెట్టి శ్రీనివాస్, ఊటుకూరు గురునాధం, ఏలూరు పుల్లారావు, కె శ్రీనివాసరావు, గీతిక సీబీఎస్ఈ స్కూల్ డైరెక్టర్ టి బలగంగాధర్ రెడ్డి, ప్రిన్సిపల్ , స్కూల్ అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.


## కౌలు రైతుల డైరీ ఆవిష్కరణ




**గుంటూరు మేజర్ న్యూస్ :** కౌలు రైతులకు, రైతులకు ఉపయోగపడే సమాచారం తో డైరీ నీ తీసుకు వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతుల సంఘం కృషిని వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి రాజశేఖర్ అభినందించారు. ఈ రోజు విజయవాడ లో శ్రీ రాజశేఖర్ ,సివిల్ సప్లైస్ కమిషనర్ వీరపాండియన్ , మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ గార్లతో కలిసి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీబీ రాజశేఖర్ గారు మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే సమాచారం సంవత్సరం అంతా వారి వారి చేతుల్లో ఉంటే వారికి ఎదురైన సమస్యలను డైరీ లో తెలుసుకొని పరిష్కారానికి ప్రయత్నం చేయటానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు . ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి వివిధ శాఖలలో విడివిడిగా ఉన్న సమాచారాన్ని ఈ డైరీలో పొందుపరిచి రైతులకు , కౌలు రైతులకు, ఉపాధి హామీ కూలిలకు ఉపయోగపడేటట్లుగా ప్రచురించామన్నారు ఈ డైరీ వ్యవసాయ రంగంలో ఉన్నవారికి కరదీపికగా ఉంటుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పై ముగ్గురు అధికారులతో పాటు వ్యవసాయ శాఖ కమిషన్ ఎస్ ఢిల్లీ రావు , నాబార్డ్ డీజీఎం శ్రీ ఎమ్మెస్సార్ చంద్ర మూర్తి , కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై రాధాకృష్ణ , రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకర్, ఎన్. మురళీకృష్ణారెడ్డి , కే .నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకుడు.. వస్తున్నాడు..

- నియోజకవర్గ ఇన్‌చార్జిగా డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి?
- హర్షం వ్యక్తం చేస్తున్న వైయస్సార్సీపీ శ్రేణులు
- స్థానికత, పార్టీ సామాజిక వర్గం.. కలిసొచ్చే అంశాలు



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల తర్వాత స్తబ్దతగా ఉన్న నియోజకవర్గానికి సరికొత్త ఊపు రాబోతోంది. దశాబ్ద కాలం పాటు నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ఉన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు ఎన్నికల తర్వాత గుంటూరు వెళ్లడం, అక్కడ జిల్లా ఇన్చార్జిగా నియామకం జరగటం చకచక జరిగిపోయాయి. అప్పటినుండి "మాకో నాయకుడు కావాలి " అంటూ నియోజవర్గ వైఎస్సార్సీపీ శ్రేణులు ఎదురుచూస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో సోషల్ మీడియాలో రోజుకో పేరు తెరపైకి వస్తూ, పోతూ ఉన్నాయి. చిట్టా విజయభాస్కర్ రెడ్డి, బీసీ సమాజాక వర్గానికి చెందిన నిమ్మకాయల రాజునారాయణ లు గట్టి ప్రయత్నాలే చేశారు. అయితే గతంలో జరిగిన పరిణామాల దృష్ట్యా అధినేత జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గానికి రెడ్డి సమాజిక వర్గానికి చెందిన వారినే పంపిస్తానని, సహకరించాలని ఆయనను కలిసిన నేతలకు వివరించారు. ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కొనేందుకు, పార్టీని భుజాన వేసుకొని మిగిలిన,వర్గాలను కలుపుకొనే పోయే సామాజిక నాయకత్వం కోసం ఆరా తీసిన జగన్మోహన్ రెడ్డి ఎట్టకేలకు యువ వైద్యుడిని ఎంపిక చేసి నియోజకవర్గానికి పంపిస్తున్నారు.

**స్థానికుడు, యువ వైద్యుడు.**

వలస నేతలను కాకుండా స్థానికులకు అవకాశం ఇవ్వాలని పార్టీ శ్రేణులు బలంగా కోరుకుంటున్నారు. నేతల, శ్రేణుల అభీష్టం మేరకు పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి , నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన గజ్జల బ్రహ్మారెడ్డి కుమారుడు డా. సుధీర్ భార్గవ రెడ్డిని నియోజకవర్గ ఇన్చార్జిగా పంపి స్తున్నారని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం ఉందని వారు వివరిస్తున్నారు. ఓటమి తర్వాత సుస్తీ చేసిన పార్టీకి నియోజకవర్గంలో యువ వైద్యుడు డాక్టర్ భార్గవ రెడ్డి తనదైన శైలిలో వైద్యం చేసి శ్రేణులను చైతన్యం చేసేందుకు కృషి చేస్తారని చర్చ జరుగుతుంది. నరసరావుపేట లో జిబిఆర్ హాస్పిటల్ నిర్వహిస్తూ మంచి హస్తవాసి గల వైద్యునిగా చుట్టుపక్కల ప్రాంతాల్లో పేరు సంపాదించిన భార్గవ్ రెడ్డి సత్తెనపల్లి నియోజకవర్గానికి ఇన్చార్జి రానుండటం పట్ల నాయకులు, శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముక్కోటి ఏకాదశికి 300 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు

### జిల్లా ఎస్పీ సతీష్ కుమార్




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఈనెల 10వ తేదీన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా 300 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద జరుగుతున్న ముక్కోటి ఏర్పాట్లను దేవస్థాన సహాయ కమిషనర్ అన్నపురెడ్డి రామకోటిరెడ్డి తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ... ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఉత్తర ద్వార దర్శనంలో లక్ష మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందన్నారు. దేవస్థానం ఆవరణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు పోలీస్ శాఖ ఏర్పాటు చేసిందని, అందులో భాగంగా ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. వీఐపీల కోసం, సాధారణ భక్తుల కోసం వేరువేరుగా క్యూ లైన్లు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అలాగే మూడు ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయటం జరిగింద న్నారు. భక్తులు తమ వాహనాలను పార్కింగ్‌లో నిలుపుకోవాలని సూచించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వారి దర్శనానికి తరలివచ్చే భక్తులు దేవాలయ అధికారులకు, పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఎస్పీ సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిఎస్పి సీతారామయ్య, మంగళగిరి పట్టణ సిఐ డి వినోద్ కుమార్, రూరల్ సీఐ వై శ్రీనివాసరావు, రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో పిలుస్తుంది కార్యక్రమం




**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** మండలంలోని నార్నెపాడు, పలుదేవర్లపాడు గ్రామల లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి యం. అరుణ మాట్లాడుతూ మొక్కజొన్న పైరు ప్రస్తుతం 40-50 రోజుల దశలో ఉన్నది కావున రైతులు మొక్కజొన్న పైరు కాండం తొలిచే పురుగు నివారణ కొరకు కార్బోఫ్యూరాన్ 3%+% గుళికలు ఎకరానికి 4 కేజీలు మొక్క మొవ్వలో వేసుకోవాలని సూచించారు. లేదా పైపాటుగా కోరాజెన్ 60 ఎం ఎల్ ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. అదే విధంగా కత్తెర పురుగును గమనించినట్లైఈమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రా లేదా తయోమెథాక్సామ పురుగు మందును పై పాటుగా పిచికారి చేసుకున్నట్లైతే పురుగును సమర్థవంతంగా నివారించు కోవచ్చు అని తెలియజేసారు. మొక్కజొన్న మరియు శనగ పంటలు సాగు చేస్తున్న రైతులు తప్పని సరిగా ఈ పంట నమోదు చేయించు కోవాలని సూచించారు. ఈ పంట నమోదు చేయించుకోవటం ద్వారా ప్రభుత్వం వారు చేపట్టే కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోవచ్చని తెలియజేసారు. అలాగే వరి పంట సాగుచేసిన ప్రతి ఒక్క రైతు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఎకరాకు వరి పంటకు ఇన్సూరెన్స్ రూ. 630 లు ఇన్సూరెన్స్ కి అప్లై చేసుకొనుటకు దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్ వద్దని వెళ్ళవలనని సూచించారు. అలాగే ఇన్సూరెన్స్ కు అప్లై చేసుకొనుటకు రైతు భరోసా కేంద్రం సిబ్బంది దగ్గర క్రాప్ ఏరియా సొన్ సర్టిఫికెట్ తీసుకోవాలని సూచించారు తుఫాన్లు కరువులు అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం జరుగుతుంది ప్రీమియం చెల్లించే గడువు ను 15 వరకు పెంచారని వివరించారు. వరి పంట నమోదు చేసుకునీ ప్రీమియం 630/- చెల్లించిన రైతులందరికీ ఈ బీమా పథకంలో చేరడానికి అర్హులని తెలిపారు..

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో సత్తా చాటిన గుంటూరు జిల్లా విద్యార్థులు

**గుంటూరు మేజర్ న్యూస్ :** జనవరి నెల 7, 8 తారీఖులలో విజయవాడ రూరల్ లోని మురళి రిసార్ట్ నందు జరిగిన రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో గుంటూరు జిల్లా విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. జనవరి 4వ తారీఖున గుంటూరులోని పరీక్షాభవన్, ప్రభుత్వ ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలలో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలుగా నిలిచిన ఆరు ప్రాజెక్టులు గుంటూరు జిల్లా నుండి రాష్ట్రస్థాయి ప్రదర్శనలో పాల్గొనగా అందులో నుండి నాలుగు ప్రాజెక్టులు సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు ఎంపిక అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి సి వి రేణుక బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జనవరి 21 నుంచి 25 వ తారీకు వరకు పుదుచ్చేరి లో జరిగే సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో ఆంధ్ర ప్రదేశ్ నుండి పాల్గొనే 35 ప్రాజెక్టులను ఎంపిక చేయగా అందులో నుండి అత్యధికంగా నాలుగు ప్రాజెక్టులు గుంటూరు జిల్లాకు సంబంధించినవే ఉండడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి. రేణుక రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను, గైడ్ టీచర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా, గైడ్ టీచర్లు అరుణకుమారి, రామాంజ నేయులు, ఆరిఫ్ బేగ్, శివారెడ్డి, భాస్కరరావు



పాల్గొన్నారు. సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు విద్యార్థి వ్యక్తిగత విభాగంలో నారాకోడూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ నజ్మ (ప్రాజెక్ట్: సర్వింగ్ రోబోట్). , ముట్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థి పవన్ దుర్గ (ప్రాజెక్ట్: సోలార్ హెల్మెట్) ఎంపిక కాబడిన ప్రాజెక్టులు ఉన్నాయి అలాగే రెండవ విద్యార్థి గ్రూపు విభాగంలో ఎస్.ఎస్.ఎన్.ఓ. హైస్కూల్, గుంటూరు విద్యార్థి నిలు అనీసా బేగం, ఎర్చిత (ప్రాజెక్ట్: గగన్ యాన్ మిషన్). మూడవ టీచర్ విభాగంలో జి.జి.పాలెం హైస్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు గవిని శ్రీనివాసరావు (ప్రాజెక్ట్:ఎలక్ట్రో మాగ్నటిజం)లు ఉన్నాయి.

# పందేనికి కోళ్లు రెఢీ!

(మొదటి పేజీ తరువాయి)

పుంజులు పోరాటం చేస్తాయి. ఈ పోరాడే తెగింపు దానికి నిత్యం శిక్షకుడు అందించే ఆహారం నుంచే అలవడుతుంది. పందెం పుంజుకి అందించే ఆహారం ఎలా ఉంటుందో చూస్తే మనకు ఆసక్తి కలిగే విషయాలు తెలుస్తాయి.

**ఆహారమిలా...**

కొన్నిచోట్ల వానాకాలం ముగియగానే మరికొన్ని చోట్ల దసరా నుంచి కోళ్లకు శిక్షణ ఇవ్వడం మొదలవుతుంది. పందెంకోళ్లకు ప్రత్యేక ఆహారాన్నిస్తారు. 40 రోజులపాటు కోడిగుడ్డు పచ్చసొన లేకుండా పెడతారు. 60 రోజులపాటు బాదం పప్పు లు 6 నుంచి 10), ఖీమా 30 గ్రాముల వరకు బీకాంప్లెక్స్ ట్యాబ్లెట్లు ఇస్తారు. రెండు రోజులకోసారి కిస్‌మిస్‌లు, దానిమ్మ గింజలు, ఖర్జూరం పెడతారు. క్యారెట్, తోటకూర, కొత్తిమీరను ఉడకబెట్టి తినిపిస్తారు.

**సన్నద్ధత ఇలా.. చేస్తారు..**

కోడి పుంజులు పందెంలో పోరాడేందుకు పలు రకాలుగా సన్నద్ధం చేస్తారు. మొదట పందెంకోడిని కొన్ని రోజులు ఎండలో కట్టేస్తారు. ఈకలు కొంత విడిపోతున్నప్పుడు నీడలోకి తీసుకొస్తారు. శరీరం చురుగ్గా ఉండేందుకు వారానికోసారి 10 నిమిషాలపాటు ఈత కొట్టిస్తారు. కొవ్వు చేరకుండా యూకలిప్టస్ ఆకులు, కుంకుడు ఆకులు, వెదురు ఆకులు నీటిలో వేసి బాగా మరగబెట్టాక కొద్దిగా చల్లబరిచి పుంజుకు స్నానం చేయిస్తారు. దీన్నే నీరుపోతలు అంటారు. కఫం పట్టకుండా, శరీరం గట్టిపడేందుకు శాకాలు(ఆవిరి పట్టడం లాంటిది) తీస్తారు. దీన్ని ఒక్కోచోట ఒకలా చేస్తుంటారు. పెనంమీద సారా లేదా చీప్ లిక్కర్ వేసి దాన్నుంచి వచ్చే ఆవిరిని పట్టిస్తారు. దీనివల్ల కోడి ఒళ్లు గట్టిపడుతుందని నమ్ము తారు. పోటీలో దెబ్బ తగిలినా తట్టు కునేందుకు ఇది ఉపయోగ పడుతుంది. కాళ్లపై ఒకేచోట నిల్చుని ఉంటే పాదాలపై మొత్తం బరువు పడుతుంది. దీనివల్ల పుంజు చురుకుగా కదల్లేదు. అందువల్లే ఒకేచోట ఉంచకుండా నడక–పరుగు మధ్యలో ఉండేలా కొద్దిగా వేగంగా 2 నుంచి 4 నిమిషాలపాటు ఇసుకలో నడిపిస్తారు. నైపుణ్యం కలిగిన శిక్షకులతో రెండు పూటలా మసాజ్ చేయిస్తారు. చురుగ్గా పరిగెత్తడంపై సాధన చేయిస్తారు. చలికాలంలో కోళ్లకు గురకలు, తెగుళ్ల రాకుండా వ్యాక్సిన్లు ఇప్పిస్తారు. బలం కోసం ఇంజెక్షన్లు వేస్తారు.

**నిపుణుల శిక్షణలో...**

పశ్చిమగోదావరి జిల్లాలో కోళ్లకు దాదాపు వందకుపైగా శిక్షణ కేంద్రాలున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కువశాతం ఆక్వా చెరువుల వద్దనే 'కోళ్ల దొడ్ల'ను నిర్వహిస్తున్నారు. ఇతరచోట్ల కల్లాల్లోనూ పెంచుతున్నారు. స్థానికంగా అనుభవం ఉన్నవారితో కొన్ని కేంద్రాల్లో శిక్షణ ఇప్పిస్తున్నారు. రావులపాలెం లాంటి చోట్ల శిక్షణ కోసం కోల్‌కతా నుంచి నిపుణులను తీసుకొస్తున్నారు. కొందరు హైదరాబాద్ బార్కాస్‌లో పహిల్వాన్‌ల వద్ద ప్రత్యేకంగా శిక్షణ పొందిన పుంజులను కొని, పోటీ ముందు వరకు వారితోనే శిక్షణనిప్పిస్తున్నారు. శిక్షకులకు వేతనం నెలకు రూ.15 వేల నుంచి రూ.25 వేలు ఇస్తున్నారు. శిక్షణ కేంద్రాల నిర్వహణకు శ్రీకాకుళం, విశాఖ గ్రామీణ ప్రాంతాల నుంచి కుటుంబాలను తీసుకొస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 'కాక్ ట్రైనింగ్ సెంటర్స్' పేరుతో ప్రత్యేకంగా ఈ కోళ్ల పెంపకం చేపడుతున్నారు. సంప్రదాయం మీద అభిమానంతో కొంతమంది, ఉపాధి కోసం మరికొంత మంది ఈ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. కొత్త బ్రీడ్‌లను అభివృద్ధి చేయడం, ఇతర దేశాల నుంచి కొత్త రకం బ్రీడ్‌లను తీసుకువచ్చి ఇక్కడి కోడిపుంజుల (పోటీల్లో గెలిచినవే ప్రధానంగా) బ్రీడ్‌తో కలిపి కొత్త బ్రీడ్‌ను ఉత్పత్తి చేసే ప్రయోగాలనూ చేస్తున్నారు. ఆచంట, యలమంచిలి, దేవరపల్లి, జంగారెడ్డిగూడెం, పెదవేగి, భీమవరం, పోడూరు, పోలవరం మండ లాల్లో అత్యధికంగా ప్రధాన శిక్షణ కేంద్రాలున్నాయి. ఒక్కో శిక్షణ కేంద్రంలో 150 కోళ్ల వరకు పెంచుతారు.

**రూ.3 లక్షల వరకూ...**

తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎక్కువ చోట్ల నెల్లూరు, చిత్తూరు జిల్లాలోని కొన్ని చోట్ల పందేలు వేస్తారు. పుంజు శరీర తత్వం, పోట్లాడే విధానాన్ని బట్టి ఒక్కో కోడిపుంజు రూ.15వేల నుంచి సుమారు రూ.3 లక్షల వరకూ ధర పలుకుతున్నాయి. కోడి బ్రీడ్‌ను బట్టి దానిలో పోరాట గుణాన్ని అంచనా వేస్తారు. పోటీల్లో గెలిచే పుంజుల బ్రీడ్‌నే ఎక్కువగా వినియోగిస్తుంటారు. థాయ్‌లాండ్, పెరు దేశాల నుంచే కాక తమిళనాడులోని సేలం, కోయంబత్తూరు నుంచి ఎక్కువగా బ్రీడ్ తీసుకొస్తున్నారు. ఆ బ్రీడ్‌ను ఇక్కడ బాగా డిమాండ్‌లో ఉన్న బ్రీడ్‌ను కలిపి కొత్త వాటిని సృష్టిస్తున్నారు. పందెం కోళ్లను ఆన్‌లైన్‌లోనూ విక్రయిస్తున్నారు. సంక్రాంతి బరికి సిద్ధం చేసే క్రమంలో కోళ్లకు ముందుగా పోటీలు నిర్వహిస్తారు. ఆ సమయంలో కత్తులు వాడరు.

**ఈకల రంగును బట్టి కోళ్ల రకాలను నిర్ణయిస్తారు...**

కాకి: నల్లని ఈకలు ఉండే పుంజు

సవల: మెడపై నల్లని ఈకలుంటాయి

డేగ: ఎర్రటి ఈకలు

నెమలి: పసుపు రంగు ఈకలు

కౌజు: నలుపు, ఎరుపు, పసుపు ఈకలు

పింగళ: తెలుపు రెక్కలపై అక్కడక్కడా నలుపు రంగు, లేత గోధుమ వర్ణం ఈకలు

ముంగిస: ముంగిస జూలు రంగులో ఉండే పుంజు

కొక్కిరాయి: నల్లటి శరీరం, రెండు మూడు రంగుల ఈకలు ఉంటాయి. ఇవేకాకుండా కోడి కాకి, కోడి డేగ, శేహువ, కోడి నెమలి, పచ్చకాకి వంటి పలు రకాల పుంజులూ ఉన్నాయి.


**ఈ నమ్మకాలూ ఉన్నాయి..**

కోడిని ఏ దిక్కు నుంచి బరిలోకి దించితే విజయం సాధిస్తుందనే అంశంలో పందెంరాయుళ్లు కొన్ని నమ్మకాలను అనుసరిస్తారు. పందెం కోడిపుంజుల గురించి రాసిన పంచాంగమే కుక్కుటశాస్త్రం. సంస్కృతంలో కుక్కుటం అంటే కోడిపుంజు. ఉభయగోదావరి జిల్లాల్లో కోడి పందేలు ప్రారంభిం చేటప్పుడు ఈ కుక్కుట శాస్త్రాన్ని చదువుతుంటారు. వారాలు, పక్షాలను అనుసరించి కొన్ని జాతుల కోడి పుంజుల జీర్ణశక్తి మందగిస్తుందని అంచనా. ఆ సమయంలో పందేనికి దింపితే కోడి అపజయం పాలవుతుందంటారు.

**సంక్రాంతి పోరులోకి పుంజులు**

ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా కోడి పందేలు భారీగా నిర్వహించేందుకు రాజకీయ పరపతి కలిగిన నేతలను అప్పుడే రంగంలోకి దించారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కోళ్ల పందేలను. నిర్వహించేందుకు సలమాయుక్తమ వుతున్నట్లు తెలుస్తోంది. కొంతమంది రాజకీయ నాయకులు గతంలో మాదిరి పోలీస్ అధికారులను ఒప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై పోలీసులు ఎంతవరకు అనుమతి ఇస్తారో చూడాలి. కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఇప్పటికీ పోలీసులు కఠినంగానే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అంతేకాకుండా కోడిపందాలు నిర్వహించరాదని ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానాలు హెచ్చరించాయి. అయితే ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొన్నిచోట్ల కోడిపందేలు భారీ గాని జరుగుతాయి. గోదావరి జిల్లాలతో పోల్చుకుంటే చాలా తక్కువే. పందేలు మాత్రం పెద్ద ఎత్తున కాసేందుకు యువత కూడా ఉత్సాహం చూపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో కోడి పందాలు ఎలా జరుగుతాయో వేచి చూడాల్సిందే.

## జనశక్తి మనశక్తి పుస్తకావిష్కరణ చేసిన మాజీ సీఎం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మెంబర్స్ ఆధ్వర్యంలో బుధవారం వైఎస్ ఆర్ సిపి క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ సి పి అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి చేత జనశక్తి మనశక్తి పుస్తకాన్ని ఆవిష్కరించారు. జనశక్తి మనశక్తి పుస్తక రచయిత తిరుపతి వాస్తవ్యులు కాపిరెడ్డి కృష్ణా రెడ్డి సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం. గతకాలపు ప్రభుత్వపు పరిపాలన విధానాలను పద్యరూపంలో వివరించారని ఫోరమ్ అధ్యక్షులు జి.శాంతమూర్తి అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు మంచి రోజులు ముందు ఉన్నాయన్నారు. కాపిరెడ్డి కృష్ణారెడ్డి గారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని శాలువా తో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపిరెడ్డి కృష్ణారెడ్డి, వారి సతీమణి, జి.శాంతమూర్తి గారు ఉన్నారు. ఈ కార్యక్రమానికి సహాయపడిన వారు సాక్షి ఫైనాన్స్ డైరెక్టర్ వై.ఈ.ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు రాసిచ్చిన ఆస్తిని వెనక్కి తీసుకోవచ్చు

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** వయసు మీదపడిన తల్లిదండ్రులను పిల్లలు పట్టించుకోకపోతే వారికి రాసిచ్చిన ఆస్తి వెనక్కి తీసుకోవచ్చు. ఈ మేరకు సబ్ రిజిస్ట్రార్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2007 సీనియర్ సిటిజన్ల చట్టం ప్రకారం తమను పిల్లలు సరిగా



చూసుకోవట్లేదని తల్లిదండ్రులు ట్రైబ్యునల్ అధికారిగా ఉండే ఆర్డిఓకు ఫిర్యాదు చేయవచ్చు. విచారణలో నిజమని తేలితే ఆర్డిఓ ఇచ్చే ఆదేశాల ఆధారంగా సబ్ రిజిస్ట్రార్లు ఆస్తి డాక్యుమెంట్లను రద్దు చేసుకోవచ్చని తెలిపారు.

## 14 వేల లీటర్ల బెల్లం వూట ధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ జరిపిన దాడులలలో 65 లీటర్ల నాటుసారా మరియు 1400 లీటర్ల బెల్లపు ఊటను ధ్యంసం చేశారు. ఆదేవిదంగా మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిది లో నాటు సారాయి, ఇతర రాష్ట్ర లకు సంభందించిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అమ్ముచున్న వారిపై దాడులు నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నాటు సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కు సంభందించిన సమాచారం ఉంటే మాకు చేయగలరని మరియు ప్రజలు నుండి ఎవరైనా మాకు సహకరిచి సమాచారం అందించిన వారి పేర్లు, వివరాలను గోప్యంగా ఉంచుతామని మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటరమణ తెలిపారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు కాంపిటీషన్స్ వ్యవస్థాపకులు మల్లికార్జునరావు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని, బడ్జెట్ స్కూలు అయినప్పటికీ కార్పొరేట్




పాఠశాలలకు ధీటుగా విజ్ఞానంద బాల కుటీర్ తమ విద్యార్థుల విద్యాభివృద్ధికి అహర్నిశలు ఆ యాజమాన్యం కృషి చేయడం అభినందనీయమని గుంటూరు కాంపిటీషన్స్ వ్యవస్థాపకులు బైరిశెట్టి మల్లికార్జునరావు అన్నారు. సాయిబాబా రోడ్డు చైతన్యపురిలోని విజ్ఞానంద బాల కుటీర్ 28వ వార్షికోత్సవ వేడుకలు అమరావతి రోడ్డులోని శ్రీరస్తు కన్వెన్షన్ హాలు నందు బుధవారం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మల్లికార్జునరావు ఇచ్చేసి మాట్లాడారు. విజ్ఞానంద బాల కుటీర్ ప్రిన్సిపల్ చిన్నం సంపూర్ణ ప్రసూన అధ్యక్షత వహించారు. మల్లికార్జునరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్న విజ్ఞానంద బాల కుటీర్ యాజమాన్యం ఎంతైనా అభినందనీయమైనదని ప్రశంసించారు. టి జె పి ఎస్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ పి .రాధా భాయ్ మాట్లాడుతూ 28 సంవత్సరాలుగా విద్యార్థుల విద్యాభివృద్ధిలో తనదైన శైలిలో ముందుకు వెళుతున్న విజ్ఞానంద బాల కుటీర్ మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గుంటూరు అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజీ వైద్యులు హర్ష దీప్తి మామిడాల మాట్లాడుతూ విద్యార్థుల పరిపూర్ణ వికాసానికి విజ్ఞానంద బాల కుటీర్ చేస్తున్న విద్య సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. వార్షికోత్సవ వేడుకలకు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. స్కూల్ డైరెక్టర్ చిన్నం సాంబశివరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరించిన రాష్ట్ర ప్రభుత్వం

**గుంటూరు మేజర్ న్యూస్ :**



భారత సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్ట్ 2014 ఏప్రిల్ 23న పేర్కొన తీర్పులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే అడ్వర్టైజ్మెంట్‌లో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోలు తప్ప ఇతరుల ఫోటోలు ఉండరాదని పేర్కొన్న ఆదేశాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిక్కరించిందని ఈనెల 8వ తేదీన ప్రధాన దిన పత్రికలలో దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోలతో పాటు నారా లోకేష్ మరియు కొణిదెల పవన్ కళ్యాణ్ ఫోటోలతో అడ్వర్టైజ్మెంట్ ఇవ్వడం పట్ల జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ప్రజల ధనం తో కోట్లాది రూపాయలు వెచ్చించి సుప్రీంకోర్టు ఆదేశాలకు భిన్నంగా నారా లోకేష్, కొణిదెల పవన్ కళ్యాణ్ ఫోటోలను ముద్రించి జారీ చేసిన వారు సమాచార పౌర సంబంధాల శాఖ అని కూడా తెలుపకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రధాన పత్రికలకు విడుదల చేసిన ప్రకటనల ఖర్చు ప్రభుత్వం భరిస్తుందా లేదా ఎవరు భరిస్తున్నారో ప్రజలకు తెలియ జేయాలన్నారు. 2014 లో కామన్ కాజ్, సెంట్రల్ ఫర్ పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ సంస్థలు సంయుక్తంగా వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం పై తీర్పు నిస్తూ సుప్రీంకోర్టు ప్రభుత్వ ప్రకటనలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నరు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోలు మినహా మరి ఎవ్వరివి ఉండరాదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన అడ్వర్టైజ్మెంట్లో కూడా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఉండడం గమనార్హం అన్నారు. శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరవుతున్న రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఫోటో లేకపోవటం శోచనీయమన్నారు. భవిష్యత్తులో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా అమలు చేయాలని విరుద్ధమైన ప్రకటనలు చేయరాదని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగము కాకుండా జవాబుదారీతనంతో పారదర్శకంగా వినియోగించాలని కోరారు.

## హుండీ ఆదాయం 12, 66, 2 45. రూపాయలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండల పరిధిలోని కంతం రాజు కొండూరు గ్రామంలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయమునందు బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు . భక్తులు సమర్పించిన కానుకలను రెండు నెలల 20 రోజులు కు.లెక్కింపు చేపట్టగా 12,66,245 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకట శ్రీనివాసులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి కే .సునీల్ కుమార్, ట్రస్ట్ దేవ భక్తుని రంగ ప్రసాద్, ఆలయ అర్చకులు ,స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళలు, భక్తులు ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్లాప్ ఆటో డ్రైవర్ల నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరిక




**మంగళగిరి, మేజర్ న్యూస్:**

క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, సిఐటియు నాయకులు టి శ్రీరాములు, సిపిఎం మంగళగిరి మండల కార్యదర్శి యూత్ దుర్గారావు అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి ఐదవ రోజుకు చేరింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లాప్ ఆటో డ్రైవర్లు రెండు నెలలుగా వేతనాలు చెల్లించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం అమలు చేయాలని, నెలకు రూ. 24,500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు డి శివ, కార్యదర్శి ఎం రవి, యూనియన్ నాయకులు ఆర్ కృష్ణ, వై శివ, పి శ్రీనివాసరావు, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ, పురుష సమానత్వంపై ఇంటింటి అవగాహన

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**



నేటి సమాజంలో ఇంకా కొన్ని ప్రాంతాల్లో స్త్రీ- పురుషుల మధ్య అసమానతలు ఉన్నాయని, అటువంటివి సమాజ హితానికి మంచిది కాదని, ఇలా ప్రవర్తించటం వలన సమాజానికి ఏ సందేశం ఇస్తు న్నారో అర్థం కావటంలేదని కెఎల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ స్ డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్ పరిధి ఆత్మకూరులో కెఎల్ యూనివర్సిటీ బీసీఏ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వాలంటీర్లు స్త్రీ, పురుష సమానత్వంపై ఇంటింటికి తిరిగి గ్రామస్తులకు అవగాహన నిర్వహించారు. స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమేనని, విద్య, ఉద్యోగం, వివాహం తదితర విషయాలలో లింగభేదం చూపించటం సమంజసం కాదని బీసీఏ విభాగాధిపతి డాక్టర్ కె.భగవాన్ అవగాహన కల్పించారు. ఆడ, మగ మధ్య తారతమ్యాలు చూపరాదని, సమాన అవకాశాలు కల్పించాలని డాక్టర్ బి. కృష్ణప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.ఉషారాణి పేర్కొన్నారు. కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయ కర్తగా వ్యవహరించగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధ సారధి వర్మ, ప్రోవైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డాక్టర్ హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు వలంటీర్లను అభినందించారు.

## ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులను అభినందించిన డీఈఓ



**గుంటూరు మేజర్ న్యూస్ :**

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన 2025 నందు గగనియాన్ మిషన్ అను అంశముపై గుంటూరు బ్రాడీపేట లోని శారదా నికేతనం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినులు ఎం.డి. అనీసా, ఎస్. ఈర్చిత రూపొందించిన నమూనా రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని జాతీయ స్థాయి పోటీకి ఎంపిక అవ్వడం ఎంతో అభినంద నీయమని జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను, గైడ్ టీచర్ ఆరిఫ్ బేగ్ ను అభినంది ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపా ధ్యాయిని ఎన్. ఉషాకుమారి పాఠశాలను సమర్థ వంతంగా, క్రమశిక్షణతో నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రత్యేకంగా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయుల సహకారంతో కృషి చేస్తున్నారని, గత సంవత్సరం మంచి ఫలితాలు సాధించారని, ఈ సంవత్సరం కూడా ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో డిసిఈబి సెక్రెటరీ ఏ.తిరుమలేష్, ఎంఈఓ అబ్దుల్ ఖుద్దూస్, ఉర్దూ డి.ఐ, ఎం.డి. ఖాసిం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తోట పవన్ పరామర్శించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :**

పట్టణములోని పురుషోత్తపట్నం వాస్తవ్యులు తోట లక్ష్మీనారాయణ (చినకాపు) కుమారుడు పవన్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ పట్టణములోని కందిమళ్ళ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని వారిని కలిసి ధైర్యంగా ఉండాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఇంటికి రావాలని కోరారు. అలాగే వైద్యులు కందిమళ్ళ వాసుదేవ్ ని, చినకాపుని పవన్ కి అంది స్తున్న వైద్యం గురించి అన్ని వివరాలు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బషీర్, కళ్యాణ్, వేణు తదితరులు ఉన్నారు.



## డయల్ యువర్ కమిషనర్ లో అందిన అర్జీలకి శాశ్వత పరిష్కారం చూపిస్తున్నాం

### కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు మేజర్ న్యూస్:**

ప్రజలు తమ స్థానిక సమస్యల పరిష్కారం కోసం అందించే అర్జీల పరిష్కారం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సమస్యను సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం కమిషనర్ పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్ కి ప్రజల నుండి అందిన అర్జీల్లో నల్లచెరువు , లక్ష్మీ నగర్, సాయి నగర్, విద్యా నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అర్జీదారులతో మాట్లాడి, సమస్యపై చర్చించి, పరిష్కార చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ తొలుత నల్లచెరువు 18వ లైన్లో అర్జీ అందిన ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించి, అర్జీదారుతో సమస్య గూర్చి మాట్లాడి, ఇంటింటి చెత్త సేకరణ ప్రతి రోజు నూరు శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని, రోడ్లకు ప్యాచ్ వర్క్ చేపట్టాలని ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నల్లచెరువు ప్రధాన రహదారిలో మేజర్ డ్రైన్ పై ఆక్రమణలు, అంతర్గత రోడ్లపైకి ర్యాంప్ లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని, సదరు ఆక్రమణదారులకు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకోవాలని నోటీసులు ఇవ్వాలని, గడువు అనంతరం తొలగించుకోని ఆక్రమణలను పట్టణ ప్రణాళిక దళం ద్వారా తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. లక్ష్మీ నగర్, సాయి నగర్ ల్లో పర్యటించి, వ్యాధికారక క్రిములకు ఆవాసంగా ఉన్నఖాళీ స్థల యజమానులను నోటీసులు ఇవ్వాలని, డ్రైన్ల నిర్మాణాలకు, ప్రస్తుతం ఉన్న డ్రైన్లకు కల్వర్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏఈని ఆదేశించారు. నల్లచెరువులోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, క్యాంటీన్ పరిసరాల్లో పరిశుభ్రం వాతావరణం ఉండేలా చూడాలన్నారు. టిఫిన్ చేయడానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి, వారి అభిప్రాయాలు తీసుకొని, క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్ లైన్ అప్ లోడ్ చేశారు. హిందూ కాలేజి సర్కిల్ నుండి ఈస్ట్ లూథరన్ చర్చి రోడ్ లో బిటి లేయర్ పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

పర్యటనలో ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, డిఈఈలు మధుసూధనరావు, రమేష్ బాబు, ఏఎంహెచ్ఓ రాంబాబు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలను విజయవంతం చేసే బాధ్యత ఆర్గనైజింగ్ కమిటీలదే

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో తెలుగు సంప్రదాయాలను నేటి తరానికి తెలియచేసేలా నిర్వహించనున్నా సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయడానికి ప్రత్యేకంగా అధికారులు, పుర ప్రముఖులతో ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీలు కృషి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో 4 రోజుల పాటు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించనున్నామన్నారు. చిన్నారుల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరినీ అలరించేలా సంబరాలను రూపొందిస్తున్నామన్నారు. అధికారులు, నగర ప్రముఖులతో ఏర్పాటు చేసిన వివిధ నిర్వహణ కమిటిల ద్వారానే సంబరాల నిర్వహణ జరుగుతుందన్నారు. సంబరాలు జరిగే స్టేడియంలో మౌలిక వసతుల ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వాట్స్ అప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు వివరాలను గ్రూప్ లో పోస్ట్ చేయవచ్చని తెలిపారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, డిసిపి సూరజ్ కుమార్, ఎన్టీఆర్ స్టేడియం మాజీ అధ్యక్షులు డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





## సీసీ కెమెరాలు వైర్లు కట్ చేసి, నిప్పు పెట్టారు

## పోలీసులకు ఫిర్యాదు చేసిన మున్సిపల్ కమిషనర్

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :**



చిలకలూరిపేట మున్సిపాలిటికి చెందిన డంపింగ్ యార్డులో జరిగిన అగ్ని ప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటన యాదృచ్చంగా జరిగినది కాదని, కావాలనే ఉద్దేశ పూర్వకంగా డంపింగ్ యార్డులో నిప్పు పెట్టినట్లు తెలుస్తుందన్నారు. సీసీ కెమెరాలకు చెందిన వైర్లు కట్ చేసి, డంపింగ్ యార్డులో నాలుగు చోట్ల నిప్పు పెట్టినట్లు తాను గుర్తించినట్లు వెల్లడించారు. ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నానని వెల్లడించారు.

## రవ్వవరం గ్రామంలో రెవిన్యూ సదస్సు...

**నూజండ్ల మేజర్ న్యూస్:-**

రాష్ట్ర ప్రభుత్వం వారు చేపట్టిన రెవెన్యూ సదస్సులో భాగంగా బుధవారం మండలం లోని పుచ్చ నూతల రెవెన్యూ పరిధిలోని రవ్వవరంగ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించటమైనది. ఈ రెవిన్యూ సదస్సుకు డిప్యూటీ తాసిల్దార్ బాల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ రెవెన్యూ గ్రామ సదస్సులు వల్ల గ్రామాల్లో సమస్యలు త్వరగా పరిష్కరించడం జరుగుతుందిఅని తెలిపారు. గ్రామ సభకు లక్ష్మీపురం, జేసీ నగర్, గ్రామస్తులు స్మశానం ఏర్పాటు కొరకుఅర్జీలు ఇవ్వడం జరిగింది. అలాగే రాముడు పాలెం తండావాసులు డీకే పట్టాలను ఆన్లైన్ కొరకు. మరియు రవ్వ వరం చెరువు సర్వే చేయుటకు అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు ఆక్రమణలు తొలగించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని రవ్వవరం గ్రామస్తులు అర్జీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ బాల వెంకటేశ్వర్లు గ్రామ రెవెన్యూఅధికారి పద్మ,పోలయ్య,గ్రామ సర్వేర్ జయరావు, పంచాయితీ కార్యదర్శి చిట్టి బాబు, గ్రామ సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు. రైతులు పాల్గొన్నారు.



## దివ్యాంగ పించన్లు తనిఖీ

**ఈపూరు, మేజర్ న్యూస్:-**

ఈపూరు లో ఉన్న దివ్యాంగులని పరిశీలిస్తున్న బృందం మండలంలోని వివిధ గ్రామాలలో దివ్యాంగుల విచారణ చేపట్టారు. బుధవారం ప్రత్యేక బృందం ప్రతి ఇంటికి వెళ్లి ధృవ పత్రాలను తనిఖీ చేశారు. దివ్యాంగులను పరిశీలించగా మొత్తం 23 మంది నూరు శాతం దివ్యాంగత్వం ఉన్నవారని తనిఖీ బృందం తెలియపరిచారు . బృందంలో వైద్యులు వరుణ్, రోశయ్య, నాగేంద్రబాబు, ఎంపీడీవో కే ప్రభాకర్ రావు, ఏపిఎం రంగారెడ్డి, సీసీలు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఈపూరు మేజర్ న్యూస్:-**



మృతి చెందిన కడియం బాలయ్య మండలంలోని దుస్మాన్ పేట తండా వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బొల్లాపల్లి మండలం మూగ చింతల పాలెం గ్రామానికి చెందిన కడియం బాలయ్య (45) కూలి డబ్బుల కోసం దుస్మాన్ పేట తండాకు వచ్చి తిరిగి వెళుతున్నాడు. వినుకొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ద్వి చక్ర వాహనం పై వెళ్తున్న బాలయ్య ఎదురెదురుగా వాహనాలు ఢీకొన్నాయి .ప్రమాదంలో బాలయ్య రోడ్డుపైన పడి అక్కడికక్కడే మృతి చెందినాడు .మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్డర్ నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# 3వ రోజుకు చేరిన అంగన్వాడి దీక్షలు

**సమస్యలు పరిష్కరించకుంటే**

**ఆందోళన ఉధృతం**

**జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు, అంగన్వాడి సంఘం నాయకులు**

**గుంటూరు మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయాలని, సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. బుధవారం నిరాహార దీక్ష శిబిరాన్ని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 39 వర్కర్స్, 66 హెల్పెర్స్ మొత్తం 105 పోస్టులు ఖాళీగా ఉన్నా గత సంవత్సర కాలంగా ఐసీడీఎస్ అధికారులకు, కలెక్టర్ కు అనే సార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కరించకపోవడం వల్లే ఆందోళనకు దిగాల్సి వచ్చిందని అన్నారు. హెల్ప ర్ ప్రమోషన్లకు సంబంధించి పరీక్షలు నిర్వహించి సంవత్సర కాలం గడిచినప్పటికీ ఇంతవరకు పోస్టింగ్ ఇవ్వకపోవడం గనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గుంటూరు జిల్లా మినహా మిగతా రాష్ట్రమంతటా ఖాళీ పోస్టులు గుర్తించి నోటిఫికేషన్ విడుదల చేసి నియామకాలు చేపట్టినప్పటికీ. గుంటూరు జిల్లాలో ఈ ప్రక్రియ చేపట్టాక పోవడానికి కారణాలేంటిని ప్రశ్నించారు. నారా లోకే శ్, మనోహర్ నాయుడు ఇద్దరు మినిస్టర్ల జిల్లాలో ఉన్నప్పటికీ అంగన్వాడీ పోస్టుల భర్తీకి ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. నారా లోకేష్ మాటలు కోటలు దాటుతున్నాయని అన్నారు. బుధవారం దీక్షా శిబిరానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏవియన్ కుమారి అధ్యక్షత వహించింది. దీక్షులకు మద్దతుగా కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వై రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి బి శ్రీనివాసరావు, సిఐటి యు ఫిరంగిపురం మండల కార్యదర్శి ఎస్కె మస్తాన్వలి, సిఐటియు తాడేపల్లి డివిజన్ కార్యదర్శి దుర్గారావు, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్ కే భాష, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మి, పంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దీప్తి మనోజ, వెంకాయమ్మ, హేమలత, సిఐటియు జిల్లా అధ్యక్షుడు దండా లక్ష్మీనారాయణ, కార్యదర్శి బి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. దీక్షల అనంతరం అంగన్వాడీల సమస్యలపై జిల్లా కలెక్టర్ తో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సమక్షంలో యూనియన్ నాయకులు అంగన్వాడీల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ పిడి తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.



## టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

పిడుగురాళ్ల పట్టణ శివారులో ప్రజాధనంతో నిర్మించిన టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పిడుగురాళ్ల, మాచవరం మండల కమిటీల సమావేశం జనగాం రమణ అధ్యక్షతన జరిగింది. అనంతరం పట్నంలో ప్రజాశక్తి నగర్ లో గల సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపూరి గోపాల రావు మాట్లాడుతూ 2018లో 4480 గృహలకు శంకు స్థాపన చేశారని, ప్రస్తుతం 300అడుగులవైశాల్యం గల ఇళ్ళు 2016 నిర్మాణం లో ఉన్నాయని, 360 అడుగుల వైశాల్యంలో నిర్మించిన ఇళ్ళు 816, మొత్తంగా 2832 గ్రహాలు నిర్మించారని, వీటికి సంబంధించి విద్యుత్, శానిటరీ తదితర పనులు అసంపూర్తిగా ఉండటంవల్ల నివాసానికి అనువుగా లేవన్నారు. కావున ఈ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు వెంటనే గృహాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఏవైనా అభివృద్ధి పనులన్నీ ప్రజాధనంతో జరుగుతాయి కాబట్టి రాజకీయాలకతీతంగా ఆ పథకాల ఫలితాలను లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనేక మంది లబ్ధిదారులు ఎంతో ఆశతో రెక్కల కష్టం చేసుకునే పేదవారు సైతం ఒక్కొక్క గృహానికి వేలాది రూపాయలు చలానాలు కట్టి నేటికీ ఇల్లు రాకపోవడంతో తీవ్ర నిరాశ చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




కావున ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి గృహాలను లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తామని వాగ్దానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే కాలంలో లబ్ధిదారులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు, షేక్ మస్తాన్ వలి, జనగం రమణ, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డి ఆర్ ఎన్ ఎస్ సి వి ఎస్ కళాశాల, ఎస్ సి వి ఎస్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :**

చిలకలూరిపేట డి ఆర్ ఎన్ ఎస్ సి వి ఎస్ కళాశాల, ఎస్ సి వి ఎస్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈనెల 13వ తేదీ పసుమర్రు లో ఉన్న కళాశాల ప్రాంగణంలో జరుగుతుందని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు తాళ్ల అంజిరెడ్డి తెలిపారు. గ్రాండ్ వెంకటేషాలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఆర్ఎన్ఎస్ సి వి ఎస్ కళాశాలలో చదివి వివిధ రంగాలలో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులందరూ ఈనెల 13వ తేదీ భోగి పండుగ రోజు జరిగే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శీలం నాగేశ్వరరావు, తోట శ్రీనివాసరావు, శ్రీరామ్ చలపతిరావు లు మాట్లాడారు. కార్యక్రమంలో తోట కిషోర్, గల్లా సాంబశివరావు, వహాబ్ మల్లెలశివ నాగేశ్వరరావు, హరిదాసుల శ్రీనివాసరావు, అ డప రవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కుళాయిలు కనెక్షన్లపై, పురపాలక సంఘం కొరడ

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :**

పట్టణంలోని పలు వార్డులలో అనుమతులు లేకుండా నీటి కుళాయిలు, పురపాలక సంఘం వారి అనుమతి లేకుండా చలానా చెల్లించకుండా ప్రైవేటు వ్యక్తుల ద్వారా వేల రూపాయలు వెచ్చించి కుళాయిలు ఏర్పాటు చేసి నట్లయితే, మీకు వినియోగంగా ఉన్న సిమెంట్ రోడ్లు ధ్వంసం చేసినట్లయితే సంబంధిత వార్డు సచివాలయ ఉద్యోగులచే, లేదా పురపాలక సంఘం సంబంధితశాఖ అధికారులచే, అట్లు కుళాయిలు ఏర్పాటు చేసుకున్న వారిపై చర్య తీసుకోవటమే కాకుండా, కొళాయిను తొలగించడం జరుగుతుందని ప్రతి బాధ్యత కలిగిన యువకుడు పురపాలక సంఘానికి తెలియజేయవలసిన అవసరం ఉందని స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తెలియజేశారు. అటువంటి చర్యలకు ఎవరన్నా పాల్పడుతున్నట్లయితే వారి వివరాలు తెలియజేయాలని తెలిపారు.

## పెద్దఅగ్రహారంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

పిడుగురాళ్ల మండలములోని పెద్దఅగ్రహారం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమము బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మిరప, కంది పంటల క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. మిరప పంటలో తామర పురుగులు ఆశించే అవకాశం ఉంది కాబట్టి, రైతులందరూ సామూహికంగా నీలి, పసుపు రంగు అట్టలను పొలంలో అక్కడక్కడ అమర్చి పురుగు ఉధృతిని గమనించాలి. పొలములో అక్కడక్కడ ప్రొద్దు తిరుగుడు మొక్కలను ఎర పంటగా వేసుకోవాలి. అలాగే అజాడిరక్టిన్10000 పిపిఎం 2.0 మి.లీ, 0.5 గ్రా సర్ఫ్ లేదా ట్రైటాన్ 100% ను లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. కంది పంటలో మారుకా మచ్చల పురుగు ఉధృతిని గమనించుకొని, క్లోరిఫైరిఫాస్ 2.5 మి.లీ 1 లీటర్ నీటికి లేదా ఫ్లూబెండమైడ్ 50గ్రా 1 లీటర్ నీటికి లేదా కొరాజెన్ 60 మి.లీ 1 లీటర్ నీటికి కలుపుకుని పిచికారి చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్ శ్రీనివాస్ రెడ్డి, వివిఎ విజయ భాస్కర్, వెంకటేష్ , గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

మంగళగిరి -తాడేపల్లి కార్పొరేషన్ పరిధిపెదవడ్లపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వడ్డేశ్వరం కేఎల్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో గ్రామీణ పనులు అవగాహన, అనుభవ కార్యక్రమం 2024- 25లో భాగంగా బుధవారం గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సు జరిగింది. పాఠశాల ఆవరణలో విద్యార్థులు గ్రామంలోని వసతులు, సాగుభూమి విస్తరణ, గ్రామ అండ్ పంటల సమస్యలు తెలిపే విధంగా చిత్రాలు గీచి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల అడిషనల్ హెచ్ఓడీ డాక్టర్ జేఆర్ రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు సెమిస్టర్ లో భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు రైతులతో కలిసి తాము చదివి తెలుసుకున్న విషయాలను, ప్రస్తుతం జరుగుతున్న దానిని తెలుసుకుంటారన్నారు. విద్యార్థులు వ్యవసాయంలో తెలుసుకున్న ఆధునిక పద్ధతులు రైతులకు వివరిస్తూ, రైతుల దగ్గర నుండి వారి వ్యవసాయ పద్ధతులను, అనుభవాలను సేకరించి నవరణలతో తెలుసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయుడు జీ సాయి వంశీ రెడ్డి, రైతులు యేళ్ళ శివరామయ్య, మునుసూరి శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## క్రొత్తగా ఉద్యోగాలు పొందిన వారు కష్టపడి పని చేయాలి

### - చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా



**గుంటూరు మేజర్ న్యూస్ :**

క్రొత్తగా ఉద్యోగాలు పొందిన వారు కష్టపడి పని చేయాలి అని, తప్పకుండా సీసీఏ రూల్స్ తప్పని సరిగా తెలుసుకొని పాటించాలి అని చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా పేర్కొన్నారు. గుంటూరు నందు చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా అధ్యక్షతన కారుణ్య నియామకాల ప్రక్రియ ద్వారా అర్హులైన ఇద్దరు అభ్యర్థులకు ఆఫీసు సబర్డినేట్ గా నియామక ఉత్తర్వులు జిల్లా పరిషత్ కార్యాలయంలో బుధవారం అందజేశారు. కె . జగన్మోహన్ రావు ను ఎంపీపీ అచ్చం పేట నందు జి . విజయ లక్ష్మి ను ఎంపీపీ యడ్లపాడు నందు ఆఫీసు సబార్డినేట్ గా నియామక ఉత్తర్వులు అందజేశారు. చైర్ పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ ఆఫీసు లో ఇతర ఉద్యోగులతో మంచిగా ప్రవర్తించాలి అని, మీ తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అని తెలియజేశారు. నూతన సంవత్సరం ఒక మంచి పనితో ప్రారంభించడం చాలా ఆనందం గా వుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జ్యోతి బసు, డిప్యూటీ సీఈఓ కృష్ణ , అకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్ పాల్, ఎ సెక్షన్ ఏఓ రాజా రత్నబాబు పాల్గొన్నారు.

## న్యాయ అవగాహన సదస్సు




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

పిడుగురాళ్ల మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి సూచనల మేరకు పిడుగురాళ్ల మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. మురళి గంగాధరరావు న్యాయవాదులకు మధ్యవర్తిత్వం పై సెన్సిటైజేషన్ ప్రోగ్రాం,న్యాయ అవగాహన సదస్సు జనవరి 8న స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు హాలు నందు నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె కుమారస్వామి, సెక్రటరీ కోపూరి వెంకటేశ్వర్లు, న్యాయవాదులు కె జాలా రావు, ఎం కోటేశ్వరరావు, జి రమేష్ , ఎం శ్రీనివాసరావు, ఎస్ వి కోటేశ్వరరావు, పి మాణిక్యం, ఎం వెంకటేశ్వర్లు, ఎం పల్లవి, ఎస్.కె మౌలాలి, కె సాగర్, ఆయాజ్ అహ్మద్, ఎం జాకబ్, పి రూత్ బనియన్, ఐ పిచ్చయ్య, ఎం లోకేశ్వరి, ప్రశాంత్ కుమార్ నాయక్, పి నవ్య, బి అచ్చారావు, కె కె కోటేశ్వరరావు, ఎ సీతారామయ్య, పారా లీగల్ వాలంటీర్ వి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమును విజయవంతం చేసిన బార్ అసోసియేషన్ సభ్యులకు న్యాయమూర్తి గంగాధరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ ఛార్జీల పెంపును నిరశించిన కాంగ్రెస్ శ్రేణులు



**తెనాలి, మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న విద్యుత్ చార్జీల భారం ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక చెంచుపేటలోని విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేసి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివుడు మాట్లాడుతూ ఎన్నికలప్పుడు విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి, అధికారం లోకి వచ్చిన తర్వాత పలు రకాల చార్జీల పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం తమ ఆలోచన మార్చుకోవాలని హితవు పలికారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న చార్జీలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాని సంస్థ కు ఇచ్చిన సోలార్ విద్యుత్ కాంట్రాక్ట్ ను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తెనాలి మండలం ప్రెసిడెంట్ కర్లపూడి బుల్లియ్య,ఓబీసీ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గుర్రపు ద్వారకా శ్రీనివాస్, నాయకులు పెనుగొండ శివకుమార్, భీమా రమేష్, టీ శివనరాయణ, రాయప్ప, శంకర్ రావు, కే వీరాస్వామి, బి శ్రీను, నామన మల్లికార్జున రావు , తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరగాల్సిన రేషన్ షాప్ డీలర్లకై జరగాల్సిన ఎంపిక పరీక్ష వాయిదా

**- సి ఎస్ డి టి భాస్కరరావు**

**గుంటూరు మేజర్ న్యూస్:**

రేషన్ షాప్ డీలర్లకై గురువారం జరగాల్సిన ఎంపిక పరీక్ష వాయిదా వేసినట్లు సి ఎస్ డి టి భాస్కరరావు తెలిపారు.ది: 09.01.2025 వ తేదిన ఉదయం 10: 00 గం లకు రెవిన్యూ కళ్యాణ మండపం లో జరుప నిర్ణయింపబడిన చౌకధరల దుకాణా దారుల నియామకమునకు వ్రాత పరీక్ష, గౌరవ రాష్ట్ర హై కోర్టు లో దాఖలు చేయబడిన రిట్ పెటిషన్ ల వలన వాయిదా వేస్తున్నట్లు గుంటూరు రెవిన్యూ డివిజన్ అధికారి తెలియజేసినట్లు సి ఎస్ డి టి భాస్కరరావు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మళ్ళీ వ్రాత పరీక్ష తేది తదుపరి తెలియజేయబడుతుందన్నారు.. సంబధీత అభ్యర్ధులు అందరూ విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని కోరారు.. ఈ విషయాన్ని గుంటూరు డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు కు తగు చర్య నిమిత్తం సమాచారం అందజేయడం జరిగిందన్నారు.

# జువాలజీ విభాగంలో టాక్సీకాలజీ పై జాతీయ సదస్సు



ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్ :-

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల యుజిసి జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, విభాగాధిపతి ఆచార్య వి. వెంకటరత్నమ్మ తెలిపారు. రీసెంట్ అడ్వాన్ సెస్ ఇన్ టాక్సికాలజీ, ఇమ్యూనాలజీ అండ్ బయోడైవర్సిటీ అనే అంశంపై ఈనెల 29, 30 తేదీలలో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సదస్సు బ్రోచర్ ను బుధవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే .గంగాధర రావు, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ సదస్సు ఫలవంతంగా జరగాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ సింహాచలం మాట్లాడుతూ జాతీయ సదస్సు నిర్వహణకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. వెంకటరత్నమ్మ మాట్లాడుతూ జాతీయ సదస్సుకు పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీలోగా ఆసక్తి ఉన్న పరిశోధకులు, అధ్యాపకులు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు తమ పరిశోధన పత్రాలను సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంలో విభాగం అధ్యాపకులు , సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. వీరయ్య, ఆచార్య సునీత, ఆచార్య పీవీ కృష్ణ, ఆచార్య జగదీష్ నాయక్, ఆచార్య పద్మావతి పరిశోధకులు పాల్గొన్నారు.

# జనవరి 26 లోపు ఇంటర్ సంస్కరణలపై సలహాలు, సూచనలు అందించాలి

**ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా**



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా ఇంటర్మీడియేట్ విద్యలో సంస్కరణలు తీసుకురావాలని చూస్తున్నామని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు.. ఇంటర్మీడియేట్ విద్యా మండలి ప్రతిపాదిత విద్యా సంస్కరణలపై బుధవారం తాడేపల్లిలోని ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యదర్శి కృతికా శుక్లా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో తీసుకువచ్చే సంస్కరణల ఫలితాలు 10 లక్షల మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన విషయమని అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయన్నారు. ఇందుకు జనవరి 26, 2025 లోపు వారి అభ్యంతరాలను, సూచనలను biereforms@gmail.com మెయిల్ కు చేయాలని, ప్రతిపాదిత సంస్కరణల విధానాలు bieap.gov.in అనే వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ప్రతిపాదనలపై సలహాలు సూచనల్ని 2025 జనవరి 26 లోపు ఇంటర్ బోర్డుకు తెలియచేయాల్సి ఉంటుందన్నారు. ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యావేత్తలు సూచనలు చేయాల్సిందిగా ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వారిని కోరారు. సవరించబడిన సిలబస్ విద్యా మండలి పోర్టల్ bieap.gov.in ఉంచామని అదేవిధంగా biereforms@gmail.com మెయిల్‌కు తమ అభిప్రాయాలను పంపాల్సిందిగా కోరుతున్నామన్నారు.కొత్త ముసాయిదా ప్రకారం ఇంటర్ పరీక్షల విధానంలో కూడా సమూల మార్పులు చోటు చేసుకోనున్నాయన్నారు. ప్రతి సబ్జెక్టులో ఇంటర్నల్ మరియు ప్రాక్టికల్స్ తప్పనిసరన్నారు. ఇంటర్ బోర్డు పరీక్షల్లో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, ఖాళీలను పూరించడం, ఏకపద సమాధానాలు వంటి వాటికి మార్కుల్ని ప్రతిపాదించారన్నారు. వ్యాసరూప ప్రశ్నలకు 8 మార్కులకు బదులు 5/6 మార్కులు కేటాయించాలని భావిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వి. సుబ్బారావు, అకడమిక జాయింట్ సెక్రటరీ బి. విజయ భారతి, ఈఆర్టీడబ్ల్యూ రీడర్ ఎస్. కృష్ణ కాంత్, పరీక్షల ఓఎస్డీ వీ. రమేష్ తదితరలు పాల్గొన్నారు..

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్..

➢ఆర్థిక శాఖ అనుమతి తప్పనిసరి.

➢ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలుకు సంబంధించి.. రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్ జీవోఎంఎస్ నెంబర్ 2ను ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు.

ఆర్థిక శాఖ అనుమతి ఉన్న పోస్టులకు మాత్రమే.. మినిమం టైమ్ స్కేల్ అమలు చేయలని ప్రభుత్వం నిర్ణయిచింది. అయితే 2018లో ఏర్పాటు చేసిన 11వ వేతన సవరణ కమిషన్ సిఫార్సులపై 2021లో నిర్ణయం తీసుకున్నారు.అందులో భాగంగానే కాంట్రాక్ట్ ఉద్యోగులకు జనవరి 2022 నుంచి మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ నిర్ణయం కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ అమలు కాలేదు. నియామకం సమయంలో నిబంధనలు పట్టించుకోలేదు. ఫలితంగా చాలా మందికి మినిమం టైమ్ స్కేల్ వర్తించలేదు.అప్పటి నుండి కాంట్రాక్ట్ ఉద్యోగులు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పోరాటాలు చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వానికి కూడా పలు సందర్భాల్లో విజ్ఞప్తులు చేసుకున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల విజ్ఞప్తులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం.. జీవోఎంఎస్ నెంబర్ 2 పేరుతో ఉత్తర్వులను విడుదల చేసింది.ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి తాజా మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. ఈ ఆదేశాలు 2025 జనవరి 6న అమల్లోకి వచ్చాయి. ఈ ఉత్తర్వుల్లో కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు, మాతృత్వ సెలవులు, ఎక్స్‌గ్రేషియా వంటి అంశాల గురించి వివరించారు. ఈ ఆదేశాల్లో ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

**ముఖ్యాంశాలు:**

మినిమం టైమ్ స్కేల్ (ఎంటీఎస్): ప్రభుత్వ శాఖలు, యూనివర్శిటీలు, ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులకు మాత్రమే మినిమం టైమ్ స్కేల్ వర్తిస్తుంది. ఎంటీఎస్ ద్వారా నెలవారీ చెల్లింపులు కలిపి ఒకే రూపంలో అందిస్తారు. ఈ పేమెంట్‌లో అదనపు అలవెన్సులు, వార్షిక పెంపులు ఉండవు.మాతృత్వ సెలవులు: వివాహిత మహిళా ఉద్యోగులకు రెండు ప్రసవాలకు 180 రోజుల చెల్లింపు మాతృత్వ సెలవు కల్పిస్తారు. ఈ కాలంలో ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి అన్ని ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయి. **ఎక్స్‌గ్రేషియా:** ప్రమాదాల్లో మృతి చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, సహజ మృతికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తారు. దీనికి సంబంధించి మృతి చెందిన మూడు నెలలలోగా దరఖాస్తు చేయాలి..నియామకాలపై నియంత్రణలు: కొత్త కాంట్రాక్ట్ నియామకాలకు ప్రభుత్వ అనుమతి అవసరం. నియమ నిబంధనలు పాటించకుండా నియామకాలు చేస్తే ఆడిట్‌లో వారి వేతనాల బిల్లులు తిరస్కరిస్తారు.మినహాయింపులు: ప్రాజెక్టు/యోజన ఆధారిత ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఈ ఉత్తర్వుల పరిధిలోకి రారు.

**నెగటివ్ అంశాలు:**పరిమిత వర్తింపు: ప్రాజెక్ట్-ఆధారిత, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఈ ఉత్తర్వుల ద్వారా ప్రయోజనాలను పొందలేరు.

వృద్ధి లేమి: కాంట్రాక్ట్ ఉద్యోగులకు వార్షిక పెరుగుదలలు లేకపోవడం ఆర్థిక ప్రగతిని నెమ్మదింపజేస్తుంది.

**కఠిన నియామకాల నిబంధనలు:** కొత్త నియామకాలపై కఠినమైన నియమాలు ఉండడం ఉద్యోగావకాశాలపై ప్రభావం చూపిస్తుంది.

ఏపీ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం తీసుకొచ్చిన ఈ ఉత్తర్వుల వల్ల పాజిటివ్ అంశాలు కొందరికే వర్తిస్తాయి. మరికొందరు ఉద్యోగులు ఈ ప్రయోజనాలను అందుకోలేని పరిస్థితి ఉంది. ఈ ఉత్తర్వులపై అన్ని ఉద్యోగ వర్గాల అవసరాలను పరిగణనలోకి తీసుకుని.. మరింత సమగ్ర విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కోడిపందేలు, పేకాటలు ఆడితే కఠిన చర్యలు

**మేజర్ న్యూస్ నకరికల్లు**

నకరికల్లు మండల పరిధిలో ఎవరైనా కోడిపందేలు, పేకాటలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని నకరికల్లు ఎస్ఐ సురేష్ అన్నారు గతంలో కోళ్ల పందెల కేసులలో ఉన్నవారిని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు వద్ద హాజరు పరచి వారిని 2 నుండి 3 లక్షల రూపాయల వరకు బైండోవర్ చేపిస్తున్నామని, బైండోవర్ ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందేలు వేస్తే సదరు బైండోవర్ నగదును వారి నుండి జప్తు చేస్తారని ఆయన అన్నారు.



# రైల్వే ప్లాట్ ఫారంపైకి ఎగబాకుతున్న ముళ్ళ కంపలు






**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** న్యూ గుంటూరు రైల్వే ప్లాట్ ఫారం రోజు రోజుకి అధికారుల నిర్లక్ష్యానికి గురవుతోంది. అధికారుల అలసత్వం, వర్కర్ల నిర్లక్ష్యం కారణంగా న్యూ గుంటూరు రైల్వే స్టేషన్ కు ఉన్న మంచి పేరుకి అధికారుల ప్రవర్తన మచ్చ తెచ్చిపెడుతోంది. మంచినీళ్లు తాగుదామని రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన కంప చెట్లపై నిండిపోయిన ట్యాపు కి అనుకుని ఉన్న ముళ్ళు ముందుగానే దాహార్తితో వచ్చే వ్యక్తుల దేహాన్ని ముద్దాడుతున్నాయి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ముళ్ళకు చేతులో.. తలో, ముఖమో తగిలి గాయాలు కావాల్సిందేనని ఇప్పటికే ఆ అనుభవం ఎదుర్కొన్న

- ముళ్ళకంప చెట్లతో ప్రయాణికులకు ఇబ్బందులు
- మంచినీళ్లు ట్యాప్‌కు ముళ్ళ కంచె అడ్డం
- పట్టించుకోని రైల్వే అధికారులు

ప్రయాణికులు చెబుతున్నారు.గుంటూరు నగరంలోని న్యూ రైల్వే ప్లాట్ ఫారం ముళ్ళ కంపలు చెట్లు పెరిగి రైలు ఎక్కేందుకు వస్తున్న ప్రయాణికులు కంప చెట్లతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామన్నారు. పరిశుభ్రత పచ్చదనం స్వచ్ఛభారత్ అని కేంద్ర ప్రభుత్వం చెబుతుంటే గుంటూరు న్యూ రైల్వే స్టేషన్ లో ముళ్ళ కంప చెట్లు, అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్నాయి. నిత్యం ప్రయాణికులు ప్లాట్ ఫారం మీద కొచ్చి రైలు బండి ఎక్కే సమయంలో త్వర త్వరగా వచ్చే సమయంలో ఈ కంపచెట్లు కళ్ళకు గీసుకుని గాయాల పాలవుతున్న రైల్వే అధికారులు పట్టించుకోవటం లేదని, ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని ప్రయాణికులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యం, భద్రత దృష్ట్యా తక్షణమే ప్లాట్ ఫారం పైకి వస్తున్న కంపచెట్లును తక్షణమే తొలగించాలని ప్రయాణికులు రైల్వే అధికారులను పత్రికా ముఖంగా కోరుతున్నారు.

## గుంటూరు పశ్చిమలో శివారు ప్రాంతాల అభివృద్ధికి శ్రీకారం

### 21వ డివిజన్‌లో రూ 2.71 కోట్లతో అభివృద్ధి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నిర్లక్ష్యానికి గురైన డివిజన్లలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభివృద్ధి బాటలు వేస్తున్నారు. అభివృద్ధికి నోచుకోని శివారు ప్రాంతాలపై దృష్టి పెట్టి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శ్రీకారం చుట్టారు. బుధవారం 21వ డివిజన్ లో రూ.1 కోటి 91 లక్షల 40వేల రూపాయల భారీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారంశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో భారీ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం ఆనందంగా ఉందని, తొలి నుండి అభివృద్ధికి నోచుకోని శివారు ప్రాంతాల పై దృష్టి పెట్టానని, ఇందులో భాగంగానే నిత్యం అభివృద్ధి పనుల పై సమీక్షలు చేసి, పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో తాను ఈ డివిజన్ లోకి వచ్చినప్పుడు కనీసం సరైన రోడ్లు లేవని, పారిశుధ్యం పడకవేసిందని, దీని వలన తాము తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారని, గెలిచిన అనంతరం క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించానన్నారు. ఈ డివిజన్ లో మెగా శానిటరీ డ్రైవ్ నిర్వహించానని, నిత్యం డ్రైనేజీ తొలగింపు జరుగుతున్నాయన్నారు. డివిజన్ లో మంచినీటి సమస్యను కూడా పరిష్కారించామన్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో కోదండ రామయ్య నగర్ 2,3 లైన్లలో 80 లక్షలతో 600 మీటర్ల సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. 21వ డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తయారు చేస్తానన్న మాటకు కట్టుబడి, మొత్తం 2కోట్ల 71లక్షల 40వేలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ఎక్కడా కూడా రోడ్ల, డ్రైన్ల సమస్యలు లేకుండా, నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చేస్తానన్ని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న మస్తాన్ వలి, చెన్నంశెట్టి శ్రీకాంత్, కంచర్ల సాంబశివరావు,కదిరి సంజయ్,ఆళ్ల హరి,విజయ లక్ష్మి, బాబు ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఫో... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
సూర్య
www.suryaa.com
సంక్రాంతి శుభాకాంక్షలు..
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి(కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951
చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
వి.లూథర్ — నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
వి.వెంకట్‌రెడ్డి — బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 8019199991
బి.గురవయ్య — వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ — రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
పి.మణికంఠ — మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ — మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు — యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
రమేష్ — క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
రాజ్‌కుమార్ — పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్ సెల్ : 9160218268
షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు — మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987